సూర్య
www.suryaa.com
సోమవారం 24, జూన్ 2024




## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

-రైతుల రుణమాఫీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే - ఎమ్మెల్యే రాందాస్ నాయక్



2 లో..

# ఘనంగా "అంతర్జాతీయ ఒలంపిక్ డే రన్"

- ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని




2 లో..

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) - భద్రాద్రి కొత్తగుడెం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్వర్యంలో అంతర్జాతీయ ఒలింపిక్ డే సందర్భముగా కొత్తగుడెం, ప్రకాశం స్టేడియం వద్ద క్రిడాకారులు ఒలింపిక్ క్రీడా జ్యోతిని కొత్తగుడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా క్రీడల అధికారి కె.సంజీవరావుకు అందచేయగా జోరున వర్షం పడుతున్న కూడా లెక్కచేయకుండా ఎమ్మెల్య క్రిడాకారులతో కలసి ఒలింపిక్ క్రీడా జ్యోతి పట్టుకుని ఉస్తాహంగా రన్ చేశారు. ఈ నెల 20 వ తేదీ దమ్మపేటలో మొదలు ఐనా ఒలింపిక్ డే రన్ 21 వ తేదీ భద్రచలం 22 వ తేదీ ఇల్లందు మీదిగా ఆదివారం కొత్తగూడెంలో నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యే కూనంనేని ఇటీవల మృతి చెందిన జిల్లా ఒలింపిక్ సెక్రటరి బి.హరనాథ్ రెడ్డికి నివాళ్లు అర్పించారు.

## వర్షాకాలంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని
- లోతట్టు ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలి



2 లో..

## నేడు జరిగే ప్రజావానికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

– జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



2 లో..

## కేంద్రం దృష్టికి జిల్లా సమస్యలు

ప్రజా క్షేత్రంలో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి
-బిజెపి పార్లమెంట్ ఖమ్మం ఇంచార్జి తాండ్ర వినోద్‌రావు



2 లో..

## కోతకు గురవుతున్న పెద్దవాగు బ్రిడ్జిని పరిశీలించిన జిల్లా కలెక్టర్..

- కోతకు గురికాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలి.
- సమస్యలను వివరించిన తాసిల్దార్ నాగప్రసాద్.

2 లో..

కరకగూడెం సూర్య (మేజర్ న్యూస్) - పెద్దవాగు బ్రిడ్జి కోతకు గురవుతున్న ప్రాంతాన్ని ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ అన్నారు. కరకగూడెం మండల పరిధిలోని చిరుమళ్ళ మధ్య పెద్ద వాగు మీద నిర్మించిన బ్రిడ్జి గత సంవత్సరం జులై నెలలో భారీ వర్షాలకు తెగిపోవడంతో ఎనిమిది గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు పడడంతో ప్రత్యామ్నాయ ఏర్పాటుగా గ్రావెల్ పోసి మరమ్మత్తులు చేపట్టారు.



# ఘనంగా “అంతర్జాతీయ ఒలంపిక్ డే రన్”

ఈ సందర్భముగా అయన మాట్లడుతూ ఒలింపిక్ క్రీడలు అనేవి ప్రపంచంలో గొప్ప క్రీడలని, ఒకప్పుడు వరల్డ్ వార్‌ల ద్వరా దేశాలు తమ ఆధిపత్యని నిరూపించుకొనవని, తరువాత కాలంలో ఒలింపిక్స్ క్రీడలలో అత్యధిక పతకాలు సాధించి ప్రపంచ దేశాల తమ ఆధిపత్యని చాటుతున్నాయన్నారు. జులై నెలలో ప్యారిస్‌లో జరుగు ఒలింపిక్స్ మన దేశం ఎక్కువ పతకాలు గెలవాలని ఆకాక్షించారు. ఈ సందర్భముగా జిల్లా క్రీడల అధికారి కె.సంజీవరావు మాట్లడుతూ జిల్లాలో క్రీడాకారులకు ప్రభుత్వము, ప్రైవేట్ సంస్థలు భాగస్వమ్యంతో క్రీడాప్రాంగణాలు మరిన్ని మెరుగుపరుచుకోవాలన్నారు. ఈ సందర్భముగా ప్రముఖ వ్యాపారవేత్త, జిల్లా వాలీబాల్ చైర్మన్ నాగేందర్ త్రివేది మాట్లడుతూ ఒలింపిక్ డే రన్‌లొ యూత్ పాల్గొనడం ద్వారా వారికి క్రీడల పట్ల అవగహన వచ్చి రానున్నా ఒలింపిక్స్ లొ మన దేశానికి పతకాలు సాదిస్తారన్నారు. ఈ కార్యక్రములొ బద్రాద్రి కొత్తగుడెం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ మాట్లడుతూ 20 వ తేదీన నుండి 23 వ తేదీ వరకు జిల్లాలో మొత్తం 5 నియోజక వర్గాలలొ షుమారు 200 కిలోమీటర్లు ఒలింపిక్ క్రీడా జ్యొతి ప్రయాణించింది అని అంతటా క్రిడాకారులు, క్రీడాబిమానులు ఉస్తాహంగా పాల్గున్నరని తెలిపారు. ఈ కార్యక్రములో జిల్లా కరాటే అసోసియేషన్ సెక్రటరి ఈ.శ్రీదర్, ఇండియన్ స్టైల్ రెస్లింగ్ అసోసియేషన్ జిల్లా సెక్రటరి బరిగెల భూపేష్, జిల్లా యోగ సెక్రటరి గుమలాపురం సత్యనారయణ , జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కొసాధికారి రసపల్లి రాజెందరప్రసాద, జిల్లా ఆథ్లెటిక్ అసోసియేషన్ ప్రెశిడెంట్ గొట్టపు రాధాకృష్ణ, జిల్లా ఉషూ అర్గనైజింగ్ సెక్రటరి రాచర్ల రఘు, తెలంగాణా కెటిపిస్ స్పోర్ట్స్ మేనేజర్ ఉదయ్, జిల్లా అథ్లెటిక్ కోచ్ పి.నాగేందర్, పి.డి స్వాతి, పిఈటిల అక్బరు, ఇందు పాల్గొన్నారు.

## మహిళపై అత్యాచారం

### -దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి

### - పి.ఓ. డబ్ల్యు జిల్లా కార్యదర్శి బయ్య శారద.



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లి గ్రామంలో చెంచు మహిళ పై అత్యాచారం చేయడం అత్యంత దుర్మార్గంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివారం జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బయ్య శారద అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాగరిక సమాజానికి కూత వేటు దూరంలో ఉన్న గ్రామంలో అమాయక ఆదివాసీ చెంచులు నివసిస్తున్నారని కాట్రాజు ఈశ్వరమ్మ (28)కాట్రాజు ఈదయ్య(30) దంపతులకు ముగ్గురు ఆడపిల్లలు వున్నారని, వ్యవసాయ భూమి నాలుగు ఎకరాల దాకా ఉంటుందని, ఆర్థిక వనరులు అనుకూలించక అదే గ్రామానికి చెందిన బండి వెంకటేష్ యాదవ్ కు కౌలుకు ఇచ్చారని తెలిపారు. బండి వెంకటేష్కు నాలుగు ట్రాక్టర్లు, ఒక జేసీబి కలిగి ఉండి జూపల్లి కృష్ణారావు మంత్రి అండ దండలతో ఇసుక మాఫియా డాన్ గా మారి అడ్డు అదుపు లేకుండా అరాచకాలకు పాల్పడుతున్నారని అన్నారు. కాట్రాజు ఈశ్వరమ్మ దంపతులు కౌలుకిచ్చిన పొలంలోనే రోజుకు ఇద్దరికి కలిపి రూ 2 వందలు లెక్కన జీతం కుదుర్చుకున్నారని రెండు సంవత్సరాలు గా పనిచేస్తూ ఇద్దరికి కలిపి ఐదు వందలు కావాలని ఈశ్వరమ్మ బండి వెంకటేష్ ను అడిగింది. దీంతో బండి వెంకటేష్ ఈశ్వరమ్మను అసభ్యకరంగా తిట్టి బెదిరించడంతో ఆమె భయపడి పుట్టి%శీ%టికి వెళ్ళిందని భయ్యా శారద తెలిపారు. అధికార పార్టీకి చెందిన మంత్రి అండ ఉందనే అహంకారం గల వెంకటేష్ చెంచు మహిళల ఈశ్వరమ్మను పట్టుకొని వచ్చి రహస్య ప్రాంతంలో బందించి తీవ్రంగా హింసించి అత్యాచారం చేసారని తెలిపారు. ఒళ్ళంతా వాతలు పెట్టుతుంటే! తట్టుకోలేక హాహాకారాలు చేస్తుండగా చుట్టు ప్రక్కల వారు విని కాపాడి తన ఇంటి దగ్గర వదిలారని తెలిపారు. అమాయక చెంచు మహిళపై మృగంలా ప్రవర్తించిన వారిపై ఐపి సి 307,354, ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం 3(2),(వి). తదితర సెక్షన్లు నమోదు చేసి నిందితులను శిక్షించాలని శారద డిమాండ్ చేశారు.

## మడత రమ వెంకట్ గౌడ్ ను పరామర్శించిన టిఆర్ఎస్ నాయకులు

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ మడత రమా వెంకట్ గౌడ్‌ను స్థానిక టిఆర్ఎస్ నాయకులు లక్కినేని సురేందర్ 11వ వార్డు కౌన్సిలర్ జే కే శ్రీనివాస్, పార్టీ జిల్లా నాయకులు పెండ్యాల హరికృష్ణ ఆదివారం నాడు వరంగల్ వెళ్లి పరామర్శించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ మడత రమ మాతృమూర్తి శనివారం నాడు మృతిచెందగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు వెళ్లి వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు.




## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)– రైతుల రుణమాఫీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రైతులకు రూ 2 లక్షలను ఏకకాలంలో రుణమాఫీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం ఆగస్టు 15 లోపు రైతు రుణాలలో మాఫీ చేసి తీరుతామన్నారు. 2022 డిసెంబర్ లో ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ వరంగల్ వేదికగా రైతు డిక్లరేషన్ ప్రకటించారని, రైతన్నలకు ఇచ్చిన హామీని ప్రజా ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తామని ప్రకటించడం అందుకు నిదర్శనం అన్నారు.రైతులకు రుణమాఫీ చేయాలని తెలంగాణ ప్రభుత్వ మంత్రివర్గం తీసుకున్న నిర్ణయ సందర్భంగా వైరా నియోజకవర్గ ప్రజల పక్షాన, రైతన్నల పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్,ఎంపీపీ లావుడియా సోని, వెంగన్నపాలెం ఎంపీటీసీ దుద్దుకురి మధుసూదన్ రావు, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్,మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు గోపు రామకృష్ణ, నర్వినేని పుల్లారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిలుకూరి కృష్ణయ్య, నాయకులు పాపిన్ని జనార్ధన్, చౌడం నరసింహారావు, మాజీ ఎంపీపీ బానోతు లాలు నాయక్, రోకటి సురేష్, ధరావత్ రాంబాబు,కొలిపాక వేంకటేశ్వరల్లు,రఘు,పాపిన్ని వెంకయ్య,రామిశెట్టి నాగేశ్వరరావు,భూక్యా ప్రసాద్, తోటా శ్రీనివాసరావు, గుగులోత్ రాంబాబు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు గుగులోత్ ప్రియాంక, అనగంటి లక్ష్మి, బోగా లక్షి, కమ్మ జ్యోతి తదితరులు పాల్గొన్నారు,

## కార్మిక సమస్యలపై ధర్నా ను జయప్రదం చేయండి

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, రాష్ట్రంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 26న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఐఎఫ్ టియు నాయకులు ఎనగంటి రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం కాచనపల్లి సుశేన నగర్ సెంటర్లో కరపత్రాలను ఆవిష్కరించి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లుగా కుదించి కార్మిక హక్కులను కలరాస్తుందని విమర్శించారు. మోటర్, ఆటో,హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. కనీస వేతనాలు నెలకు రూ. 27వేలు ఇవ్వాలని, స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 26న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు అన్ని రంగాల కార్మికులు కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఐఎఫ్టియు అనుబంధ సంఘ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు అటికం శ్రీను, పూసం కృష్ణ, పూనం రోహిత్ ,కంకటి విజయ్, యనగంటి లాజర్ ,అటికం శేఖర్ ,కీసర భాస్కర్ కాంపాటి ఆదిత్య యనగంటి ,చిరంజీవి, కీసరి సురేష్ ,ఎనగంటి అనిల్, ఎనగంటి ప్రశాంత్, కుంజ జోగయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వందనపు శ్రీధర్ జ్యోతి దంపతుల వివాహ వార్షికోత్సవం



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – ఆర్య వైశ్య మహాసభ కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు దారా నగేష్, కోశాధికారి నరేంద్రుల రిషి కుమార్ ఆధ్వర్యంలో వందనపు శ్రీధర్ జ్యోతి దంపతుల 30వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా పేద కుటుంబానికి ఒక నెల నిత్యావసర సరుకులు, బియ్యం అందచేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు దారా రమేష్ ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలొ సంఘం సభ్యులు గుణిపాటి సుధాకర్, కొయ్యాడ నగేష్, కొదుమూరి సురేష్, దారా కిరణ్, ఇరుకుళ్ళ సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి



చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)– మండలపరిధిలోని విద్యానగర్ కాలనీ ప్రధాన రహదారిపై ఆగిన వర్షపు నీటిని పరిశీలించి, అధికారులకు కొత్తగూడెం శాసనసభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సూచనలు ఇచ్చారు. వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో అధికారులను అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడ నీరు నిలవు ఉండకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పంచాయతీ ఈఓను పిలిపించి ఆగిన వర్షం నీరుని డ్రెయిన్స్ ద్వారా మల్లింపు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా పట్టణ పరిసర ప్రాంతాలు ప్రజలకు ఇబ్బంది కలగకుండా అధికారయంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలని ఎక్కడ ఏ చిన్న సమస్య ఏర్పడిన చొరవ తీసుకొని ఆ సమస్యను పరిష్కారం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. వారితోపాటు వాసిరెడ్డి మురళి, మూర్తి, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## నేడు జరిగే ప్రజావానికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) – ఈ నెల 24 తేదీ సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## సింగరేణి సొమ్ము వృధా అవుతుంది- సీఐటీయూ.

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లందు పట్టణంలోని స్థానిక ఏలూరు భవన్ లో ఆదివారం సిఐటీయు మండల కమిటీ సమావేశంజరిగింది. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ ఒక వైపు కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాకుల ను వేలం వేస్తూ సింగరేణి ని దెబ్బ కొడుతుంటే మరోవైపు సింగరేణి సంస్థ అభివృద్ధి,రోడ్లు ఫ్లై ఓవర్ లు నిర్మిస్తున్న నేపథ్యంలో ప్రమాణాలు పాటించని పరిస్థితులు కనబడుతున్నాయన్నారు. మహబూబాబాద్ రోడ్డు పై రూ 20కోట్లతో నిర్మించిన ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై నుండి నడి రోడ్డు పై నీళ్ళు కారి వరద ఏర్పడుతున్నదని దాని పై సింగరేణి విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తాళ్లూరి కృష్ణ, సుల్తానా, చందర్, ఈసం పద్మ, ఐలమ్మ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ వైద్యులకు గుర్తింపు నివ్వాలి



**మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)–** గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం తగిన గుర్తింపు కల్పించాలని, ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందించేందుకుసహకరించాలని తెలంగాణ గ్రామీణ వైద్యుల సహాయకసంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బి వెంకటేశ్వరరావు (బి.వి.ఆర్ )ఖమ్మం జిల్లా కార్యదర్శి వి, వీరాచారి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పి వెంకట్రావు ప్రధాన కార్యదర్శి నటరాజ్ ఉపాధ్యక్షులు కాటా సత్యం అన్నారు. ఆదివారం భద్రాచలం పట్టణంలో జరిగిన గ్రామీణ వైద్యుల సహాయక సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విస్తృత సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బివిఆర్ ప్రసంగించారు.గ్రామీణ వైద్యులు రాత్రిపగలు తేడా లేకుండా ప్రజలకు నిత్యం అందుబాటులోఉంటూ సేవలందిస్తున్న గ్రామీణ వైద్యులను ప్రభుత్వము గుర్తించాలని, ప్రభుత్వం తగిన గుర్తింపునిచ్చిప్రోత్సహించకపోవడం సరైంది కాదన్నారు. గ్రామీణవైద్యులపై నిత్యం దాడులు, జరుగుతుండడం వలన గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్యము అంత ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. ప్రతిగ్రామీణ వైద్యులు గత 20, నుండి 30 ఏళ్లుగా అనుభవంతోప్రజలకు వైద్య సేవలందిస్తూ ప్రజలు ఇస్తున్న సహాయసహకారాలతో జీవనం సాగిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలోగ్రామీణ వైద్యులను తమ వైద్య సేవలు నిలిపివేయాలని ప్రభుత్వం, సంబంధిత అధికారులు ఆదేశించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గ్రామీణ వైద్యులుఅందిస్తున్న సేవలపై పునరాలోచన చేసి తక్షణమే గ్రామీణ వైద్యులపై నిర్వహించే దాడులు నిలిపివేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం, గ్రామీణ వైద్యులు మండల అధ్యక్షులు కాటా సత్యం, మండల కార్యదర్శి ఆర్ వెంకట్, మండల ఉపాధ్యక్షులు చారి, కోశాధికారి వెంకన్న, మోహన్, మేరీ, లక్ష్మి, సాయి, కృష్ణ సాయి, వాజేడు, వెంకటాపురం, చర్లదు,మ్మగూడెం, కరకగూడెం, బయ్యారం ,అశ్వాపురం, పినపాక ,బూర్గంపాడు మండలాల ఏజెన్సీ ప్రాంతాలలో గ్రామీణ సేవలందిస్తున్న గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

## మోడీ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా కార్మికలోకం ఉద్యమించాలి

**–మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య.**





ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – భారత కార్మిక సంఘాల సమాఖ్య ( ఐఎఫ్టియు) రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ఇల్లందు పట్టణంలోని అమరుడు ముక్తార్ పాషా ప్రాంగణం ( బాలాజీ కన్వెన్షన్, హాల్ కరెంట్ ఆఫీస్ సెంటర్)లో జరిగింది.కౌన్సిల్ కు ముందుగా కొత్త బస్టాండ్ నుండి కరెంట్ ఆఫీస్ సెంటర్ వరకు కార్మిక వర్గ ప్రతినిధులతో ర్యాలీ నిర్వహించారు. అమరులకు సంతాప సూచికగా ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షుడు ఆరెల్లి కృష్ణ సుత్తి కొండవలి జెండాను ఎగురవేసి కౌన్సిల్ కి అధ్యక్షత వహించారు.స్వర్గీయ ముఖ్తార్ పాష చిత్రపటానికి పూలమాలవేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి విప్లవ జోహార్లు అర్పించారు. అనంతరం కౌన్సిల్ కు ముఖ్య వక్తగా వచ్చిన మానవ హక్కుల వేదిక (హెచ్ ఆర్ఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా కార్మిక లోకం పోరాడాలని పిలుపునిచ్చారు. ఫాసిస్టు ప్రభుత్వం నియంతృత్వాన్ని పెంచి పోషిస్తుందని అన్నారు. సమానత్వాన్ని అంగీకరించదని, ప్రశ్నించే హక్కును కాలరాస్తుందన్నారు. జాతీయవాదాన్ని హిందు జాతీయ వాదంగా మారుస్తున్నారని తెలిపారు.హేతువాదులైన గౌరీ శంకర్, దబోల్కర్, కల్బుర్గి, గోవింద్ పన్సారీ లాంటి మేధావులను హత్య చేయించిన సంస్కృతి మతోన్మాద సంస్థకు ఉందన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలైన బ్యాంక్, రైల్వే, ఓడరేవులు, విమానయానం, ఇన్సూరెన్స్ కంపెనీలను ప్రైవేటీకరణ చేస్తున్నారని విమర్శించారు. ఆపరేషన్ కగార్ పేరిట దండకారణ్యంలో ఆదివాసీలపై మోడీ ప్రభుత్వం దాడులు చేస్తుందన్నారు. ప్రజల మధ్య విద్వేషాలు ప్రభుత్వం పెంచి పోషిస్తుందని ఆయన విమర్శించారు. ప్రైవేట్ మతోన్మాద సైన్యాలను తయారు చేసి అబద్ధపు ప్రచారాలు చేస్తూ ప్రజాస్వామికవాదులపై దాడులు చేస్తుందన్నారు. కార్మిక హక్కుల కోసం, సమాన పనికి సమాన వేతనం, ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేట్ పరానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కౌన్సిల్లో సిపిఐ(ఎం–ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు బి భాస్కర్, ఐఎఫ్టియు జాతీయ నాయకులు చీకట్ల వెంకటేశ్వర్లు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి ఎం రామకృష్ణ, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు విశ్వనాథ్, కోశాధికారి పి. వరదయ్య, రాష్ట్ర నాయకులు ఎస్ కె మదార్, బి రాంసింగ్, సిపిఐ(ఎం–ఎల్) న్యూ డెమోక్రసీ కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఊక్లా నాయక్, పి ఓ డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు సరళ, పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ సాంబ, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం దృష్టికి జిల్లా సమస్యలు

**ప్రజా క్షేత్రంలో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి**

**–బిజెపి పార్లమెంట్ ఖమ్మం ఇంచార్జి తాండ్ర వినోద్‌రావు**

అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)– ఉభయ ఖమ్మం జిల్లాలో నెలకొన్న ప్రధాన సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకువెళ్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఖమ్మం బిజెపి పార్లమెంట్ ఇంచార్జి తాండ్ర వినోద్‌రావు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక శ్రీ సత్యసాయి కల్యాణ మండపంలో జరిగిన నియోజకవర్గ బిజెపి కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈాసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారానికి పోరాడుతామని, మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు చూపించిన ఆదరణకు కార్యకర్తలు నైతిక విజయాన్ని సాధించారని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయటం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర, జిల్లా సమస్యలను ఢిల్లీ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చూపటంలో తమ వంతు సహకారాన్ని అందిస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాంత ఆయిల్ ఫామ్ రైతులను తాను కలిసినప్పుడు వారంతా ప్రధానంగా ఆయిల్ ఫామ్ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారని ఈ అంశాన్ని మరియు కొత్తగూడెంలో ఎయిర్ పోర్ట్, అదేవిధంగా సూర్యపేట, దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే సమస్యలపై కూడా తాము కేంద్రం దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. భద్రాచలం కొవ్వూరు రైల్వే పనుల నిధులు కేటాయింపు కోసం రైల్వే మంత్రిని, అగ్రికల్చర్ సమస్యల గురించి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిని అపాయింట్‌మెంట్ అడిగామని వచ్చిన వెంటనే సమస్యల పరిష్కారానికి దృష్టి సారిస్తామన్నారు. నియోజకవర్గాల్లో ఉన్న ప్రధాన సమస్యల గురించి గెలుపొందిన బిజెపి ఎమ్మెల్యేల ద్వారా అసెంబ్లీలో చర్చలు జరిగేలా సూచనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి మద్దాల దేవి, నియోజకవర్గ ఇంచార్జి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు బండార్ చంద్రశేఖర్, జుజ్జురపు చెన్నారావు, పుష్కర్ కుమార్, పార్వతి తదితరులు పాల్గొన్నారు.



## మైనారిటీ విద్యార్థులకు నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్‌ను ఏర్పాటు చేయాలి

**–మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– రాష్ట్రంలో ఈ ఏడాది నీట్– 2024 పరీక్ష వ్రాసి అర్హత సాధించని మైనారిటీ విద్యార్థుల కొరకు నీట్ లాంగ్ టర్మ్ ఉచిత కోచింగ్ ను అందించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. వందలాది మంది మైనారిటీ విద్యార్థులు నీట్ పరీక్ష రాసి, సరైన కోచింగ్ లేని కారణంగా అర్హత సాధించలేకపోతున్నారని తద్వారా మైనారిటీ విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సి,ఎస్టీ, విద్యార్థులకు ఏ విధంగా నీట్ – 2025 కోచింగ్ ను అందిస్తున్నారో అదేవిధంగా మైనారిటీ విద్యార్థులకు హైద్రాబాద్ లోని సి.ఓ.ఈ క్యాంపస్ లలో ఉచిత లాంగ్ టర్మ్ కోచింగ్ సౌకర్యాలను కల్పించాలని కోరారు. ఇట్టి విషయాన్ని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలి, ప్రత్యేక కార్యదర్శి మైనారిటి సంక్షేమ శాఖ తఫ్సీర్ ఇక్బాల్, మైనారిటీ గురుకుల సంస్థ కార్యదర్శి ఆయోషా మస్రత్ ఖానం, మైనారిటీ గురుకుల సంస్థ అద్యక్షుడు ఫహీమ్ ఖురైషి ల దృష్టికి తీసుకెళ్ళినట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్) – పట్టణపరిధోలోని బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు కేవి రంగాకిరణ్ ఆధ్వర్యంలో అయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రంగకిరణ్ మాట్లాడుతూ అఖండ భారతదేశ నిర్మాణంలో శ్యాం ప్రసాద్ కృషి అమోఘం అన్నారు. అయన ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులూ జిల్లా సెక్రటరీ నోముల రమేష్, ఎస్ టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సాయి కిరణ్, పట్టణ అద్యక్షులు గొడుగు శ్రీధర్ యాదవ్, లక్ష్మిదెవిపల్లి మండల కార్యదర్శి మాలోత్ గాంధి, తదితరులు పాల్గొన్నారు.

## వర్ధమాన కథా రచయిత సుదర్శనం రంగనాదుకు అనేక జాతీయస్థాయి బహుమతులు



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లందు సింగరేణిలో ఇతను క్లర్క్, జిల్లా స్థాయిలో బిఆర్ఎస్ పార్టీ లోను గుర్తింపు పొందిన నాయకుడుగా పనిచేస్తూ, మరొకవైపు బొగ్గు గని కార్మిక సంఘంలో గుర్తింపు పొందిన మాజీ యూనియన్ నాయకుడిగాను, విద్యా సంస్థలు నెలకొల్పిన ప్రముఖ విద్యావేత్తగా పలువురి అభిమానం పొందుతు తెలుగులో కథలు రాస్తూ వర్ధమాన రచయితగా సుదర్శనం రంగనాథ్ జాతీయ స్థాయి లో అనేక బహుమతులు అందుకోవడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకే గర్వకారణంగా నిలిచాడు. వృత్తిరీత్యా సింగరేణి ఉద్యోగి ఐనా తెలుగు భాష పై గల మక్కువతో కథలు వ్రాస్తూ ఇల్లందు పేరు నిలబెడుతున్నాడు. గతంలో వీరు కలం నుండి జాలువారిన అనేక కథలు బహుమతులు పొందాయి. ముఖ్యంగా వీరు రాసిన ఎక్కరింపు కథకు జాతీయ స్థాయి కథల పోటీలో ప్రథమ బహుమతి వచ్చింది. అలాగే ప్రాణం తీసిన పైసలు, దేవుని చెట్టు, రథం ముగ్గు, కాకుల డైటింగ్, ఆరిపోని దీపం, దేవుడు పారిపోయాడు వంటి అనేక కథలు బహుమతులు పొందగా ఇటీవల ఉష మాస పత్రిక నిర్వహించిన కథలపోటీలో అయోధ్యా పురి టూ వైకుంఠ పురి కథకు, హాస్యానందం వారు నిర్వహించిన కథల పోటీలో పడుచు పెళ్లాం సైకిల్ సవారీ కథకు బహుమతులు వచ్చాయి. ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ నా కథలను ఎంపికచేసిన సంస్థలకు, చదివి ఆదరిస్తున్న కథాభి మానులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కథ రచయిత మరిన్ని మంచి కథలు రాస్తూ జాతీయస్థాయిలో మరింత పేరు పొందుతూ ఇల్లందుకు జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు తీసుకు వస్తారని ఆశిద్దా

# గ్రామీణ వైద్యులపై దాడులు ఆపాలి



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)– గ్రామీణ వైద్యుల పై నిర్వహించే దాడులు వెంటనే ఆపాలని, ప్రభుత్వం తగిన గుర్తింపు కల్పించాలని, ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం సహకరించాలని తెలంగాణ గ్రామీణ వైద్యుల సహాయక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బి వెంకటేశ్వరరావు (బి.వి.ఆర్ ) అన్నారు.. ఆదివారం భద్రాచలం పట్టణంలో జరిగిన గ్రామీణ వైద్యుల సహాయక సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విస్తృత సమీక్ష సమావేశం నకు ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బివిఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం, గ్రామీణ వైద్యుల సహాయక సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు బివిఆర్, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వి వీరాచారి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పి, వెంకట్రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నటరాజు, జిల్లా ఉపాధ్యక్షులు కాట సత్యం మాట్లాడారు. దశాబ్దాల కాలం నాటి నుండి గ్రామీణ ప్రాంతాలలో నిరుపేద ప్రజలకు నిత్య%శీ% అందుబాటులో వైద్య సేవలు అందిస్తూ ఆరోగ్యవంతమైన సమాజం కోసం కృషి చేస్తున్న గ్రామీణ వైద్యుల సేవలు ఎనలేని యని వారు కొనియాడారు... రాత్రిపగలు తేడ లేకుండ ప్రజలకు నిత్యం దగ్గరగా ఉండి వైద్య సేవలు అందించే గ్రామీణ వైద్యుల కు 2009 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి హయాంలో పారామెడికల్ ద్వారా శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు.. వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణించడంతో తరువాత ప్రభుత్వాలు పట్టించు కోకుండ అన్యాయం చేశాయని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ఆర్ఎంపి, పి ఎం పి లకు గుర్తింపు కల్పించి తగిన న్యాయం చేయాలని, గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు కొనసాగించుకునేలాగా అవకాశం కల్పించాలని, ప్రభుత్వాన్ని కోరారు.. వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణంతో ఆర్ఎంపి, పిఎంపీలకు రావలసిన సర్టిఫికెట్లు తర్వాత ప్రభుత్వాలు అందించకపోవడం వలన ఆర్ఎంపీలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో న్యాయం చేయాలని ఆర్ఎంపీల భవిష్యత్తును కాపాడాలని వెంటనే ఎన్ఎంసీ, టీఎంసీ వారు చేస్తున్న దాడులు నిలిపివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పారా మెడికల్ బోర్డు ద్వారా ట్రైనింగ్ పొంది వైద్య సేవలో అనుభవం కలిగి ఉన్న గ్రామీణ వైద్యుల ను ప్రభుత్వము గుర్తించాలని, గుర్తింపునిచ్చిప్రోత్సహించకపోవడం సరైంది కాదన్నారు. గ్రామీణవైద్యులపై నిత్యం దాడులు, జరుగుతుండడం వలన గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్య%శీ% కోసంఇబ్బందులు పడుతున్నారని, వారు పేర్కొన్నారు. గ్రామీణ వైద్యులు గత 20, నుండి 30 ఏళ్లుగా అనుభవంతోప్రజలకు వైద్య సేవలందిస్తూ ప్రజలు ఇస్తున్న సహాయసహకారాలతో జీవనం సాగిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలోగ్రామీణ వైద్యులను తమ వైద్య సేవలు నిలిపివేయాలని ప్రభుత్వం, సంబంధిత అధికారులు ఆదేశించడంఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గ్రామీణ వైద్యులుఅందిస్తున్న సేవలపై పునరాలోచన చేసి తక్షణమే గ్రామీణ వైద్యులపై నిర్వహించే దాడులు నిలిపివేయాలని ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కా ర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం, గ్రామీణ వైద్యులు మండల అధ్యక్షులు కాట సత్యం మండల కార్యదర్శి ఆర్ వెంకట్ మండల ఉపాధ్యక్షులు చారి కోశాధికారి వెంకన్న మోహన్ మేరీ లక్ష్మి సాయి కృష్ణ సాయి, వాజేడు, వెంకటాపురం, చర్లదు,మ్మగూడెం, కరకగూడెం,6 బయ్యారం ,అశ్వాపురం, పినపాక ,బూర్గంపాడు మండలాల ఏజెన్సీ ప్రాంతాలలో గ్రామీణ సేవలందిస్తున్న గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర దాల్ మిల్లర్స్ అధ్యక్షుడిగా కొదుమూరి ఎన్నిక






కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణ రాష్ట్ర దాల్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కొత్తగూడెం పట్టణానికి చెందిన పప్పుల మిల్లుల యజమాని కొదుమూరి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నెల 22వ తేదీన హైద్రాబాద్‌లో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఎన్నికయ్యారు. గత కొన్నేళుగా కొత్తగూడెం పట్టణంలో పప్పుల మిల్లులు నిర్వహిస్తూ కాంగ్రెస్‌పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తూ కొదుమూరి శ్రీనివాసరావు ఎన్నికవడం పట్ల రాష్ట్ర అసోసియేషన్ సభ్యులతో పాటు కొత్తగూడెం పట్టణ ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ ఘనంగా సన్మానించారు. కొత్తగూడెం మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా ఆయన కొనసాగుతున్నారు. నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కమిటీకి వేములపల్లి వెంకన్నబాబు గౌరవ అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా బిక్కుమల్ల శ్రీధర్, ఉపాధ్యక్షులుగా ఖమ్మంకు చెందిన కేరాల ప్రవీణ్‌కుమార్, తాండుర్‌కు చెందిన కటకం వీరేందర్, సహాయ కార్యదర్శిగా ఉదయభాస్కర్, కోశాధికారిగా జహీరాబాద్‌కు చెందిన అభిషేక్ అగ్రవాల్‌లు ఎన్నికయ్యారు.

## మోడి... కార్పోరేట్ల కాపలాదారు...దేశంలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలు

-కార్మిక హక్కులను కాలరాస్తున్న పాలకులు
-ఎర్రజెండాలే అండా, దండా
-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని





బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)– ప్రధాని నరేంద్రమోడి కార్పోరేట్ల కాపలాదారునిగా మారారని, మత విద్వేషాలకు కేంద్రబింధువైన బిజేపి చేతిలో ప్రజా స్వామ్యం అపహాస్యం పాలవుతోందని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివ రావు అన్నారు. బూర్గంపాడు మండల పరిధిలోని సారపాక తాళ్లగొమ్మూరు లో ఏఐటియూసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 2వ మహాసభ కడారు వెంకటేశ్వ రరావు అధ్యక్షతన ఆదివారం జరిగింది. సభా ప్రాం గణంలో ఏఐటియూసి జెండాను సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ఎగురవేశారు. అనంతరం అమరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లా డుతూ ప్రధాని మోడీకి కార్మికులంటే చులకన భావ మని, అందుకే పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్లుగా మార్చి వారి హక్కులను కాలరాస్తున్నారని మండిపడ్డారు. దేశానికి స్వతంత్రం రాకమునుపే ఏఐటియూసి కార్మిక సంఘంగా ఉందని, ఆ నాటి నుండి నేటి వరకు కార్మికుల పక్షాన అలు పెరగని పోరాటం చేస్తోందన్నారు. హక్కులు సాధన కోసం కార్మిక లోకం నిప్పుకనెకలై పోరాటాలు చేయా ల్సిన తరుణం మరో సారి ఆసన్నమైందన్నారు. కేంద్రం లో మూడో సారి అధికారం చేపట్టిన బిజేపి ప్రభుత్వం సింగరేణి బొగ్గు గనులను వేలం వేసేందుకు కుట్రలు చేస్తోందని, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యం లో హైదరాబాద్ కేంద్రంగా ఇందుకు కుట్రలు జరుగుతు న్నాయని, దీనిని తిప్పికొట్టాలన్నారు. చట్టసభల్లో వందల కోట్లకు అధిపతులు, నేరగాళ్లు ఉన్నారని, ధనవంతులకు అనుకూలంగా చట్టాలను తయారు చేస్తున్నారని చెప్పారు. సంఘాలు పెట్టుకునే అవ కాశం, నిరసనలు తెలిపే హక్కు మాయమైపో తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కార్మిక సంఘాలే లేకుండా చేసే ప్రయత్నాలు చేశారన్నారు. దేశ రక్షణ, కార్మిక హక్కుల పరిరక్షణ ఎర్రజెండాలతోనే సాధ్యమన్నారు. కార్మికుల కోసం పోరాడే అనేక సంఘాలు ఉన్నాయని, వారి సిద్ధాంతా లు వేరైనప్పటికీ పోరాటం ఒక్కటే అన్నారు. ఎర్రజెండాలు నిరంతరం కార్మికులకు అండగా ఉంటా యని, కానీ ఆ జెండాలన్నీ ఒక్క తాటిపైకి వచ్చి ఏక జెండాగా మారాలని, అప్పుడే మనం అనుకున్న రాజ్య స్థాపన జరుగుతుందని కూనంనేని చెప్పారు.అనంతరం ఏఐటియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు మాట్లాడుతూ కార్మిక హక్కులు సాధించబ డాలంటే పోరాటాలే శరణ్యమని ఆయన అన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్



యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ పదేళ్లుగా బొగ్గు పరిశ్రమను ప్రైవేటు పరం చేసేందుకు కేంద్రం కుట్రల చేస్తోందని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తాజాగా బొగ్గు గనులను వేలం వేసేందుకు హైదరా బాద్ కేంద్రంగా పావులు కదుపుతున్నారని చెప్పారు. అనంతరం నాయకులు బొల్లోజు అయోధ్య, పాకాల పాటి వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఏఐటియూసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సిం హారావు, భద్రాద్రి జిల్లా కార్యదర్శి నరాటి ప్రసాద్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు సరెడ్డి పుల్లారెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముత్యాల విశ్వనాథం, బికేఎంయు జిల్లా అధ్యక్షులు రేసు ఎల్లయ్య, గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకులు కల్లూరి వెంకటేశ్వరరావు, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, శ్రామిక మహిళా ఫోరం రాష్ట్ర నాయకు రాలు సిహెచ్ సీతామహాలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాన్ టు డస్క్ కార్యక్రమం



**- వాసవిక్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు**

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – ఇంటర్నేషనల్ వాసవిక్లబ్ వారి సూచనల మేరకు ఆదివారం కొత్తగూడెంకు చెందిన వాసవిక్లబ్ నేతృత్వంలో డాన్ టు డస్క్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆర్యవైశ్య అన్నదాన సత్రం ఆవరణలో ఉన్న శ్రీ వాసవి అమ్మవారి ఆలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో బేంచిలు పంపిణి చేశారు. స్నేహ ఆశ్రమంలో పిల్లలకు పుస్తకాలు, పెన్సిళ్లు పంపిణి చేశారు. వికలాంగులకు చేతికర్రల పంపిణి, సబ్ ఇన్‌స్పెక్టర్‌కు సన్మాన కార్యక్రమం వంటివి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షులు గుబ్బా శ్యామ్ అధ్యక్షత వహించగా వాసవిక్లబ్ మహిళ అధ్యక్షురాలు గుబ్బా భర్గవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాంచందర్‌రావు సేవ కార్యక్రమాల్లో పాల్గొని అందచేశారు. ఈ కార్యక్రమంలో పి.శ్రీనివాస్, ఆర్.రాజమనోహర్, వి.మణిదీప్, బి.శైలజ, జి.దుర్గ, ఇందిర, సిహెచ్.ఫణింద్రకుమార్, సందీప్, వి.రామారావు, పి.సాయిబాబు, ఎం.భవానిప్రసాద్, కె.రమేష్, జి.మోహన్‌రావు, ఎం.పాండురంగారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు ఏరియాలో ఈనెల 25 న వాహనా లక్కీడ్రా



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా లోని వర్క్ షాప్ నందు 2 డబ్ల్యూ డి నాన్ ఎ.సి క్యాంపార్ ఒకటి అద్దె వాహనం కొరకు జూన్ నెలలో దరఖాస్తు చేసుకున్న భూనిర్వాసితులకు ఈ నెల 25 వ తేదీన లక్కీ డ్రా నిర్వహించడం జరుగుతుందని ఏరియా జి.యం జాన్ ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. అట్టి ప్రకటన ద్వారా టెండర్లు వేసిన వారి సమక్షంలోనే టెండర్ కమిటీ ఆధ్వర్యంలో సింగరేణి జి.యం కార్యాలయం లో ఈ నెల 25వ తేదీన సా.03.30 గంటలకు లక్కీ డ్రా నిర్వహించి టెండర్ దారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. కావున టెండర్లు వేసిన అభ్యర్థులందరూ సకాలంలో లక్కీ డ్రా నిర్వహణలో హాజరు కావాలని జి.యం తెలిపారు.

# రామోజీరావు బహు ముఖ ప్రజ్ఞాశాలి చిరస్మరణీయుడు

వైరా.సూర్యమేజర్ న్యూస్ః







పద్మవిభూషణ్ చెరుకూరి రామోజీరావు మరణం తెలుగుజాతికి తీరని లోటు అని ఆయన ఒక బహుముఖ ప్రజ్ఞాశాలి చిరస్మరణీయుడని రాష్ట్ర మార్క్ ఫైడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ అన్నారు. ఆదివారం మున్సిపల్ స్టేడియం లో జన చైతన్య వేదిక నిర్వాహకులు షేక్ పాషా సంగమేశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన రామోజీరావు ఘన నివాళులు అనే కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన ఆయన భిన్న రంగాల్లో అద్భుతంగా రాణించారని సినిమాలు వినోదం మీడియా వ్యవసాయం విద్యాపాలనపై తనదైన ముద్రవేశారు అని అన్నారు. ఆయన జీవిత పర్యంతం ఆయనలో వినమ్రత సడల లెదు అని అన్నారు. అతి సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన రామోజీరావు జీవన ప్రస్థానం ఒక అద్భుతం అసాధారణం అని భారతీయ పత్రిక రంగలో ముఖ్యంగా తెలుగు పత్రిక రంగానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు లయన్స్ క్లబ్ వైస్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు బాణాల వెంకటేశ్వర్లు సిపిఎం పార్టీ నాయకులు బొంతు రాంబాబు మాట్లాడుతూ మీడియా రంగంలో రామోజీరావు విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని నిబద్ధత నవ్యత అసమాన పనితీరు వంటి అంశాల్లో సరికొత్త ప్రమాణాలు నెలకొల్పారని అన్నారు. ఆయన కాలానికి అనుగుణంగా నడుచుకున్నారని కాలం కన్నా వేగంగా పరుగులు తీశారని అన్నారు. ఆయన ఎంతోమందికి ప్రత్యక్షంగా పరోక్షంగా జీవనోపాధికి సహకరించిన వ్యక్తి రామోజీరావు అని అన్నారు.వక్తలు మాట్లాడుతూ నిరంతర శ్రామికుడు రామోజీరావు 87 సంవత్సరాల ఆయన సుదీర్ఘ జీవనం పైన భావితరాలకు అనుసరణీయమని తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పే మహా యజ్ఞంలో ఆయన కీలక భూమికి తన మానసిక పుత్రిక ఈనాడు దినపత్రిక ద్వారా పోషించారని కొన్ని నెలల్లో 50 సంవత్సరాలు పూర్తి చేసుకోనున్న ఈనాడు పేపర్ వెళ ఆయన లేకపోవడం తీరం లోటని అన్నారు.రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు స్వచ్ఛంద సంస్థలు నాయకులు చెరుకూరి చలపతిరావు మేదరమెట్ల పూర్ణచ ంద్రరావు పొదిలి హరినాథ్ దార్నరాజశేఖర్ జాలా రామకృష్ణ ఎదునూరి వెంకన్న రాచకొండ సాయి సూర్యదేవర శ్రీధర్ గుత్త నాగేశ్వరరావు పనితి సైదులు మచ్చ రామారావు మేడ సూర్యప్రసాద్ తాంండ్ర రమేష్ ఏడు నూతల బుచ్చి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ పట్ల సర్వత్ర హర్షం

## - రైతు సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంటుంది

## - మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు

మధిర సూర్య మేజర్ న్యూస్



రైతు రుణమాఫీ పై మంత్రి మండలి నిర్ణయం తీసుకోవడం పట్ల కాంగ్రెస్ నాయకులుసంబరాలు జరుపుకున్నారు.ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ ప్రకటించటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ టపాసులు కాల్చి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుకు రెండు లక్షలు రుణమాఫీ చేయడం పట్ల అప్పుల్లో కూరుకున్న రైతులకు మేలు జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ చేస్తుందన్నారు.
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంత్రి రుణమాఫీపై నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషకరమన్నారు. రైతు డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పినట్టుగా మంత్రివర్గం రుణమాఫీకి ఆమోదం తెలిపిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో 28 వేల కోట్లు రెండు దఫాలో మాఫీ చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఒకేసారి 31 వేల కోట్లు రుణమాఫీ చెయ్యడం గమనార్హం అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిర్యాల వెంకటరమణ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు, కౌన్సిలర్ మల్లాది వాసు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తుమాటి నవీన్ రెడ్డి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ ,కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి మరియు వివిధ హెూదాలోని పట్టణ, మండల డివిజన్ కమిటీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వసతి గృహాల నిర్వహణ సక్రమంగా చేపట్టాలి

## –మెనూ తప్పనిసరిగా పాటించాలి

## –ప్రభుత్వ వసతి గృహాలను తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్



ఖమ్మం, (సూర్య బ్యూరో):
ప్రభుత్వ వసతి గృహాల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. మధు సూదన్ నాయక్ అన్నారు.



ఆదివారం ఎన్ఎస్పి క్యాంపు రోడ్ లోని ప్రభుత్వ ఎస్సి బాలుర బి, సి, ఆనందనిలయం వసతిగృహాల్లో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు చేశారు. విద్యార్థుల సంఖ్య, సిబ్బంది వివరాలు వార్డెన్ ను అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్, కిచెన్ లను పరిశీలించారు. స్టోర్స్ లో వంట సామాగ్రిని పరిశీలించారు. కూరల్లో వాడే కారంను పరిశీలించి, శాంపిల్ తీసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన వివరాలను, మెనును అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రతను పాటించాలన్నారు. సరిపోను వెలుతురు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వసతిగృహ విద్యార్థులతో భోజనం, చదువు, ఏవైనా సమస్యలు ఉన్నవి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల మంచాలు వెనుక భాగంలో బయట ఉండడాన్ని గమనించి, వార్డెన్ ను మందలించారు.
మరమ్మత్తులు ఉన్న మంచాల మరమ్మతులు చేపట్టాలని, పనికిరాని వాటిని స్క్రాప్ గా తీసివేయాలన్నారు. బయటి వ్యక్తులను హాస్టల్లోనికి అనుమతించరాదని తెలిపారు. నిర్వహణ లోపాలను సహించేది లేదని అదనపు కలెక్టర్ అన్నారు.

# పెనుబల్లి మండలంలో భారీ వర్షం

## – లోతట్టు ప్రాంతాలు జలమయం





పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...
పెనుబల్లి మండలంలో ఆదివారం తెల్లవారుజామున భారీ వర్షం కురిసింది. మండలంలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.విఎం బంజర్ జెడ్ పి హెచ్ స్కూల్ ఆవరణలో వర్షం నీరు చేరి చిత్తడి చిత్తడిగా తయారయ్యింది. అలాగే బస్టాండు ప్రధాన ద్వారంలో వర్షపు నీరు చేరి నిల్వ ఉండడంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే పరిస్థితి ఏర్పడింది. ఈ రెండు ప్రాంతాలు పూర్తిగా లోతట్టు ప్రాంతంలో ఉండటం వల్లన సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో చిన్నపాటి వర్షానికి నీరు చేరి బస్టాండ్ లో ప్రయాణికులు, జడ్పీహెచ్ విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజా ప్రతినిధులకు విద్యాశాఖ అధికారులు పలుమార్లు మొరపెట్టుకున్నా పరిస్థితి మారడం లేదు. రోడ్డు రవాణా శాఖ అధికారులు విఎం బస్టాండ్ పరిస్థితిని పట్టించుకోవట్లేదని ప్రయాణికులు విమర్శిస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# చిన్ననాటి మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....
పదవ తరగతి పూర్వ విద్యా ర్థులు తన స్నేహితుడి పట్ల దాతృత్వాన్ని చాటుకున్నారు. పెనుబల్లి మండలం విఎం బంజర్ ఉన్నత పాఠశాలలో 1988– 89 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు మృతి చెందిన తమ స్నేహితుడి కుటుంబానికి ఆదివారం రూ. 56 వేలు ఆర్థిక సహాయం అందించారు. పెనుబల్లి మండలం లంకపల్లి కి చెందిన కుంభగిరి దాసు(51) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆ కుటుంబానికి పూర్వ విద్యార్థులు అంతా కలిసి సేకరించిన రూ 56 వేలు నగదుని మృతి చెందిన చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి తమ స్నేహితుని పట్ల దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో టి. సత్యనారాయణ, నాళ్లా నాగేశ్వరరావు, చలమాల విఠల్ రావు, డేవిడ్, మరిదు వాసు, పరిమి రాఘవ కుమార్, మిద్దె స్వామి, యలమంచిలి రాంబాబు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి - డివైఎఫ్ఐ



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....
నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలు, ఉపాధి అవకాశాలువాటి వాటి సమస్యలపై భారత ప్రజాతంత్ర యువజన సమైక్య ఆధ్వర్యంలో గ్రామాలలో సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు సత్తెనపల్లి నరేష్, జిల్లా కమిటీ సభ్యులు భూక్య ప్రసాద్, పెనుబల్లి మండల అధ్యక్షులు కే. అప్పారావు పాల్గొని గ్రామంలోని సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా సత్తెనపల్లి నరేష్ మాట్లాడుతూ చదువుకున్న నిరుద్యోగ యువత గ్రామాలలో డిగ్రీలు, పీజీలు పూర్తి చేసి ఉద్యోగ అవకాశాలు లేక వ్యవసాయ కూలి పనులకు, ఉద్యోగాలు లేక వివిధ రకాల వ్యసనాలకు అలవాటు పడి వారి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అన్నారు.ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం రెండు కోట్ల ఉద్యోగాలు సంవత్సరానికి ఇస్తానని చెప్పి మూడోసారి అధికారులకు వచ్చిన ఎటువంటి ఉద్యోగ ఉపాధి కల్పనకి ఆలోచించే పరిస్థితి లేకుండా పోయిందని విమర్శించారు. అంతేకాకుండా ఎవరైనా ప్రభుత్వాలని ప్రశ్నిస్తే వారిని అక్రమ కేసులు బనాయించి వారిని వివిధ రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారనిఆందోళన వ్యక్తం చేశారు. దీనిపట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి నిరుద్యోగ యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ఇస్తానన్న నిరుద్యోగ భృతిని వెంటనే అమలు చేయాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేస్తుందని లేని పక్షంలో గ్రామీణ స్థాయి నుంచి జాతీయస్థాయి వరకు పోరాటాలకు సిద్ధమవుతామని ప్రభుత్వాలను హెచ్చరించారు.

# రుణమాఫీతో రైతులుసంబరాలు

**-రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ సర్కార్ కృషి**
**-ఏకకాలంలో 2 లక్షలు రూపాయల రుణమాఫీ**
**-సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం**
**-సంబరాల్లో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్**



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:**

రైతు సంక్షేమం కోసం తెలంగాణలోని రేవంత్ సర్కార్ కృషి చేస్తుందని,ఏకకాలంలో రూపాయలు.రెండు లక్షలు రుణమాఫీతో ఇది రుజువయ్యిందని,కాంగ్రెస్ ఇచ్చిన హామీలను దశల వారీగా అమలు చేస్తామని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. ఆదివారం ఏన్కూరు మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్ లో కాంగ్రెస్ శ్రేణులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన అయన మాట్లాడుతూ%ౌ%గతంలో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నపుడు దేశ వ్యాప్తంగా రూ.60 వేల కోట్లు రైతు రుణాలు మాఫీ చేసిందని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు పక్షపాతి అన్నారు. రైతు రుణమాఫీ పై మంత్రి మండలిలో నిర్ణయం తీసుకోవడం చాలా సాహసోపేతమైన చర్య అన్నారు.రైతుల కు రెండు లక్షల రుణమాఫీ చేయడం వలన అప్పులో కూరుకున్న రైతులు మేలు జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ రైతు సంక్షేమనికి కట్టుబడి ఉందని, ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందన్నారు. రాష్ట్ర ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పటికీ.. రూ.31 వేల కోట్ల మేరకు రుణమాఫీ చేస్తున్న ఘనత రేవంత్ ప్రభుత్వానిదేనన్నారు. రైతుల పక్షాన సీఎం రేవంత్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నామని చెప్పారు. ఏకకాలంలో రుణమాఫీ చేయడం కేసీఆర్‌కు చేతకాలేదని, ఆగస్టు 15 కల్లా తమ ప్రభుత్వం చేసి తీరుతుందన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుస్వర్ణ నరేందర్,సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మేడ ధర్మారావు,ఎంపీటీసీ లచ్చిరాం నాయక్, చందమామ నరసింహారావు,గిద్దగిరి సత్యనారాయణ, వాసిరెడ్డి నాగేశ్వరరావు, భూక్య లాలూ నాయక్, భూక్య చందులాల్, నల్లమల శివకుమార్, షేక్ గాలిబ్, మాలోత్ నరసింహారావు, సర్దార్ బాబు, సాయి రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డే తులిశమ్మ గృహం ఉద్యమ కేంద్రం..

**-వడ్డే తులిశమ్మకు నివాళ్లు ఆర్పించిన నాయకులు..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూన్ 23) మండలం విశ్వనాధపల్లిలోని ఆత్మకమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ అత్తగారైన వడ్డే తులిశమ్మ గృహం కారేపల్లి మండలంలో సీపీఐ(ఎం) ఉద్యమ కేంద్రంగా బాసిల్లిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం విశ్వనాధపల్లిలో సీపీఐ(ఎం) సానుభూతిపరురాలు వడ్డే తులిశమ్మ సంస్మరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యానికి హాజరైన నున్నా నాగేశ్వరరావు మృతురాలు వడ్డే తులిశమ్మ చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. తులిశమ్మ కుమారుడు వడ్డే రామయ్యకు సానుభూతిని తెలిపారు.ఈసందర్భంగా నున్నా నాగేశ్వర రావు మాట్లాడుతూ వడ్డే తులిశమ్మ కుటుంబం పార్టీ కష్టకాలంలోను అండగా నిలిచి పార్టీవిధేయతను చూపిందన్నారు. కుటుంబ పరంగా నాలుగు తరాలకు వారధిగా నిలిచి అం దరిలో ఆత్మవిశ్వాసం పెంచి తనువు చాలించిన మార్గదర్శి అని కొనియాడారు. తులిశమ్మకు నివాళ్లు ఆర్పిం చిన వారిలో ఇల్లందుమున్సిఫల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు,ఎంపీపీ మాలోత్ శకుంతల కిషోర్, వై స్ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, ఎంపీటీసీ వడ్డీ అజయ్ బాబు, సీపీఎం మండల కార్యదర్శి కే. నరేంద్ర, నా యకులు వజ్జా రామారావు, పండగ కొండయ్య, వల్లభినేని మురళి, దమ్మాలపాటి ప్రభాకర్, ప్రముఖ వ్యాపా ర వేత నున్నా రమణ, తుళ్లూరి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు చావా నారాయణ, పోట్ల వీరేందర్, బా నోత్ రాంమ్మూర్తి, నర్సింగ్ శ్రీనివాసరావు, సూరపురెడ్డి విష్ణువర్ధన్రెడ్డి, దమ్మాలపాటి సత్యనారాయణ, వల్లభ నేని గురవయ్య, రైతు బంధు మాజీ మాజీ గుగులోత్ శ్రీను, వడ్డే అనంతరామయ్య, మాజీ జడ్పీటీసీలు ఉ న్నం వీరేందర్, బానోత్ దేవ్లానాయక్, బీఆర్ఎస్ నాయకులు తాతా వెంకట్వేర్లు, బానోత్ రాందాస్, సీపీఐ నాయకులు తాతా వెంకటేశ్వర్లు, చెరుకూరి నర్సయ్య తదితరులు ఉన్నారు.

# పాయంరాములమ్మకు నివాళులర్పించిన

**-కట్లాసంతోష్**



**వైరా.సూర్యరూరల్ న్యూస్:ు**

పాయం. రాములమ్మ కు నివాళులు అర్పి ంచిన కట్ల సంతోష్. పినపాక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పాయం.వెంకటేశ్వర్లు మాతృమూర్తి పాయం రాములమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఆదివారం నాడు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులుకట్ల సంతోష్, శకినాల ప్రశాంత్ నాయుడు, ఉల్చి కృష్ణమోహన్, తదితరులు ఎమ్మెల్యే పపాయం.వెంకటేశ్వరరావు గారిని వారి నివాసంలో కలిసి వారి మాతృమూర్తిపాయం.రాములమ్మ చిత్రమటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.

# శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగిద్దాం

**-మధిర బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు**



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

ఒకే దేశం.. ఒకే జెండా.. ఒకే రాజ్యాంగం ఉండాలని కోరు కున్న శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా స్థానిక బిజెపి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం వచ్చాక ఆర్టికల్ 370 డి రద్దు చేశారని గుర్తుచేశారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను మోదీ ప్రభుత్వం కొనసాగిస్తుందని పేర్కొన్నారు. శ్యాం ప్రసాద్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో మధిర నియోజకవర్గ బిజెపి కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు మధిర అసెంబ్లీ కన్వీనర్, జిల్లా కార్యదర్శి సిలివేరు సాంబశివరావు, జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరావు,మధిర పట్టణ అధ్యక్షులు బాపట్ల రమేష్ పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శ..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జూన్ 23) మండలంలో మృతుల కుటుం బాలను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదివారం పరామ ర్శించారు. విశ్వనాధపల్లిలో ఆత్మకమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ అత్తగారు వడ్డే తులిశమ్మ సంస్మరణ కార్యక్రమానికి హాజరై తులిశమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో కారేపల్లి ఎస్సై ఎన్. రాజారామ్, పీసీ సీ మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, సొసైటీ అధ్యక్షులు బానోత్ హీరాలాల్, నాయకులు మేదరి వీరప్రతాఫ్(టోనీ), బానోత్ దేవ్లానాయక్,ఎండీ.యాకూబ్డి, తోటకూరి రాంబాబు,వడ్డే అనంతయ్య,మే దరి రాజా పాల్గొన్నారు.

# వైరా ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూన్ 23) మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కారేపల్లి సింగరే ణి మండల కార్యాలయంలో ఆదివారం ఉదయం జరిగిన డిసిసి పిలుపుమేరకు స్థానిక మండల అధ్యక్షులు నిర్వహణలో ఎస్టీ సెల్ నాయకులు గోపాల్ నాయక్. గౌరవనీయులైన మన వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ గారికి రైతు రుణమాఫీ సందర్భంగా పాలాభిషేకం చేయడం జరిగింది.ఎస్కె షంషుద్దీన్ ఎస్ కె చాంద్ పాషా,భూక్య బాలు నాయక్. బాణొత్ కళ్యాణ్ నాయక్ రావొజి తండా హర్షం వ్యక్తం చేశారు అభినందనలతో..గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారితో పాటు వైరా శాసనసభ్యులు మాళొత్ రాందాస్ నాయక్ గారికి కూడా పాలాభిషేకం చేయడం జరిగింది.

## దశ దిన కర్మ కార్యక్రమాలు పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

కామేపల్లి మండలం రుక్కి తండా గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కొప్పుల వెంకన్న తండ్రిగారు కొప్పుల లాలయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించినారు. ఆదివారం నాడు జరిగిన వారి దశదినకర్మ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి కుటుంబానికి అండగా ఉంటానని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో పర్మిశెట్టి సాంబయ్య రాములు, నాతి బ్రహ్మం, గుగులోతు మంగ్య, కానబోయిన బిక్షం కురుసం రవి, కానబోయిన వెంకట్, రాములు ముత్తే బోయిన సురేషు, గూగులోతు కిషన్ గుగులోతు బాసు, బోళ్ల కృష్ణ, గుగులోతు రవి, ఓరుగంటి యుగంధర్ ఇజ్రాయిలు. చిన్నబోయిన సింహాద్రి కురుసం నాగేంద్రబాబు మరియు తదితరులు పాల్గొన్నారు

# ర్యాష్, మైనర్ డ్రైవింగ్‌లపై ప్రత్యేక దృష్టి పెట్టిన ట్రాఫిక్ పోలీసులు

**–ఈ ఏడాదిలో 225 మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు**

**కాగా 4094 ర్యాష్/స్పీడ్ డ్రైవింగ్ కేసులు నమోదు**

**–ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు**

**ఖమ్మం, సూర్య బ్యూరో..**

ట్రాఫిక్ పోలీసుల తనిఖీలో ర్యాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవర్లు అధిక సంఖ్యలో పట్టుబడుతున్నారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. ఇటీవల కాలంలో రోడ్డుప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు ముఖ్య కారణం మద్యం మత్తులో వాహనాలు నడపడం ఒకటైతే మరొకటి ర్యాష్ డ్రైవింగ్ అని అన్నారు. అదేవిధంగా మైనర్లు బైకులు, కార్లు నడుపుతూ వరుసగా ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన ట్రాఫిక్ పోలీసులు ప్రతిరోజు నగరంలో వాహనాల తనిఖీలు చేపడుతున్నారని తెలిపారు. ఈ ఏడాది జనవరి నుండి ఇప్పటివరకు 225 మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు కాగా 4094 ర్యాష్/స్పీడ్ డ్రైవింగ్ కేసులు, 661 డ్రంకెన్ డ్రైవ్ కేసులు, 881 ర్యాంగ్ సైడ్ డ్రైవింగ్, 1087 నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై కేసులు, 993 త్రిబుల్ రైడింగ్ కేసులు నమోదు అయినట్లు తెలిపారు. గతంలో మైనర్ డ్రైవింగ్ చేస్తు పోలీసు వారికి పట్టుబడితే జరిమానా వేసి , తల్లిదండ్రులు కి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించడం జరిగిందని, ఇక నుంచి డ్రైవింగ్ చేస్తున్న మైనర్ల వాహనాలు సీజ్ చేసి, వారితో పాటు వారి తల్లిదండ్రులను న్యాయస్థానంలో హజరు పరచడం జరుగుతుందని తద్వారా న్యాయస్థానం శిక్ష / జరిమానా విధించే అవకాశం వుంటుందని అన్నారు. కాబట్టే ఇకనైనా తల్లిదండ్రులు మైనర్ లకు వాహనం ఇవ్వకూడదని విజ్ఞప్తి చేశారు. మైనర్ డ్రైవింగ్, రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు గురించి అన్ని పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్ లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. తద్వార విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కొందరు యువకులు ద్విచక్ర వాహనాలకు సంబంధిత సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్పుచేసి అధిక శబ్దం వచ్చే వాటిని





అమర్చుతూ..పాదచారులను భయభ్రంతులు కలిగేలా రోడ్లపైర్యాష్ డ్రైవింగ్ తో అకస్మాత్తుగా వింత శబ్దాలు చేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, హారన్లను సైతం అదే తరహాలో అమర్చుతున్నారని, అటువంటి వారి ఆట కట్టించేందుకు ట్రాఫిక్ పోలీసు దృష్టి సారించి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలకు తీసుకుంటున్నారని అందులో భాగ 80 మోడిఫైడ్ సైలెన్సర్ల తొలగించి ఒక్కో వాహనదారుడికి రూ. 1,000 జరిమానా విధించామని, ఇకపై ధ్వని కాలుష్యాన్ని కల్గించే వాహనాన్ని సీజ్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ముందుగా సంబంధిత వాహనానికి ఉన్న మోడిఫైడ్ సైలన్సర్ను తొలగించి, జరిమానా వేసి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. తొలగించిన సైలెన్సర్ల స్థానంలో ఆ సంస్థ ఇచ్చిన పొగగొట్టాలని అమర్చాలని సూచిస్తున్నామని పెర్కొన్నారు. ఈ డ్రైవ్లు ఇంకా కొనసాగుతాయని నిబంధనలు అతిక్రమించి తరచూ ఇలాంటి చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని అన్నారు. అదేవిధంగా లైసెన్సు, నంబర్ ప్లేట్ నంబర్ సక్రమంగా లేని, నంబర్ ట్యాంపారింగ్ కలిగిన, నంబర్ తుడిపివేసిన వాహనాలను గుర్తించేందుకు తనిఖీలు చేస్తున్నామని పట్టుబడిన వాహనాలపై అయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

**ఖమ్మం ట్రాఫిక్ పిఎస్ నందు జనవరి 2024 నుంచి ఇప్పటివరకు**

– కాంటాక్ట్ కేసులు:2641(Rs.20,96,500/– రూపాయల ఫైన్)

–నాన్ కాంటాక్ట్ /కెమెరా కేసులు: 32122(రూ.76,69,370/– ఫైన్)

– లేజర్ గన్ కేసులు: 4093 (రూ.42,362,55 ఫైన్)

–క్రేన్ కేసులు:1358(రూ. 4,38,200/– ఫైన్)

–సీసీ కెమెరాల (ఇంటిలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ సిస్టం) ద్వారా 3583



కేసులు పెట్టి, రూ.4,38,200/– రూపాయలు ఫైన్ విధించనైనది.

–అతివేగముగా వాహనంలో నడిపినందుకు 4094 కేసులు పెట్టి Rs.40,94,000/– ఫైన్ విధించనున్నది.

–డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు:661

–మైనర్ డ్రైవింగ్ కేసులు:225(రూ.112500/– ఫైన్)

–సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనం నడిపినందుకు 547 కేసులు పెట్టి ఫైన్ గా రూ.5,47,000/– విధించనైనది.

–సిగ్నల్ జంపింగ్ 287 కేసులు పెట్టి, రూ. 2,87,000/– ఫైన్ విధించనైనది.

– హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపినందుకు గాను 28,088 కేసులు పెట్టి రూ. 41,96,700 ఫైన్ విధించనైనది.

–రాంగ్ సైడ్ డ్రైవింగ్ వాహనం నడిపి నందుకు నడిపినందుకు కేసులు 881 పెట్టి Rs. 2,00,200/– ఫైన్ విధించనైనది.

–త్రిబుల్ రైడింగ్ 993 కేసులు పెట్టి రూపాయలు 1126800 ఫైన్ విధించనైనది.

–విపరీతమైన శబ్దాలు చేస్తూ తిరిగే 80 బుల్లెట్ వాహనాల యొక్క సైలెన్సర్స్ తొలగించడం జరిగింది.

–అలాగే వాహనంపై నెంబర్ ప్లేట్ సరిగలేని 1087 వాహనాలపై రూ. 2,17,400 ఫైన్ వేయటం జరిగింది.

–అలాగే ఇకనుండి మైనర్ బాలుడు లేక బాలిక (18 సంవత్సరాల లోపు) వాహనం నడుపుతూ పట్టు పడితే లేక నెంబర్ ప్లేట్ సరిగా లేకుండా వాహనం నడిపితే కోర్ట్ కి పంపటం జరుగుతుంది కావున వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వాహనములు నడపవలసిందిగా కోరుతున్నాం.

## అడవి పంది మాంసం పట్టివేత

**–ఇద్దరి అరెస్టు**




**బోనకల్, జూన్ 23 సూర్య (మేజర్ న్యూస్ ):**

విక్రయానికి సిద్ధంగా ఉన్న అడవి పంది మాంసాన్ని మధిర అటవీశాఖాధికారులు ఆదివారం స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్టు చేశారు. మండల పరిధిలోని చొప్పకట్లపాలెంలో ఈ ఘటన చోటుచేసుకుంది. విశ్వసనీయ సమాచార మేరకు ఘటన స్థలానికి చేరుకొని దాడులు చేసినట్లు అటవిశాఖ అధికారులు తెలిపారు. చింతకాని మండలం నాగులవంచ గ్రామానికి చెందిన మేడా వెంకన్న, చిరునోముల గ్రామానికి చెందిన మొగిలి అద్దెయ్యలు అడవి పందిని కోసి, మాంసాన్ని విక్రయిస్తుండగా అధికారులు పట్టుకుని కేసు నమోదు చేశారు. ఈ దాడులలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ విజయలక్ష్మి , డి ఆర్ ఓ వెంకటలక్ష్మి, బోనకల్ ఆఫీసర్లు సూరిబాబు, బి విజయకుమార్, రాజేందర్, ఉపేంద్రయ్య మధిర బీట్ ఆఫీసర్ ఎల్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంవత్సరంలోపే అన్ని సమస్యలకు పరిష్కారం

**– అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు**

**– ఖమ్మం రూరల్ మండల పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**– రుణమాఫీని స్వాగతిస్తూ ఆరెంపుల గ్రామంలో మంత్రికి పాలాభిషేకం**

**ఖమ్మం, సూర్య బ్యూరో..**



రాబోయే సంవత్సరంలోపే పాలేరు నియోజకవర్గంలోని అన్ని ప్రధాన సమస్యలకు పరిష్కారం చూపుతానని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. ఖమ్మం రూరల్ మండల పర్యటనలో భాగంగా కైకొండాయిగూడెం , టీఎన్జీవోస్ కాలనీ, సాయి గణేష్ నగర్, సాయి ప్రభాత్ నగర్, నాయుడుపేట, ఆరెంపుల గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో అహర్నిశలు కష్టపడి ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన తనను గెలిపించినందుకు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెచ్చుకున్న తెలంగాణలో న్యాయం జరగలేదని ప్రజలు ఇందిరమ్మ రాజ్యం రావాలని పేదవారి ప్రభుత్వం తెచ్చుకున్నారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇందిరమ్మ రాజ్యం వస్తుంది అందరికీ న్యాయం చేస్తామని చెప్పానని తప్పకుండా రాబోయే సంవత్సరం లోపే నియోజక వర్గంలోని ప్రధాన సమస్యలంటిని పరిష్కరించే బాధ్యత తనదని పేర్కొన్నారు. గత పది సంవత్సరాల్లో పేదలకు ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వలేదని విమర్శించారు. రాబోయే మూడు సంవత్సరాల్లో నియోజకవర్గంలోని అర్హులైన పేదలకు ఇళ్లు ఇచ్చే బాధ్యత తనదని తెలిపారు. తమ హయంలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు,









పెన్షన్ లు ఇస్తామన్నారు. లింక్ రోడ్లన్నీ పూర్తి చేయిస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లో రైతును రాజు చేయాలనే సంకల్పంతో రాబోయే రెండు నెలల్లోనే 31 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేయబోతున్నామని మరోమారు స్పష్టం చేస్తున్నట్లు చెప్పారు. ప్రతిపక్షాల కాకి గోలను తలదన్నే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని వివరించారు. గత ప్రభుత్వం లో 7 లక్షల కోట్ల అప్పులు చేసి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కృంగి పోయి కొట్టుకు పోయిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో గత ప్రభుత్వం చేసిన అప్పులు కట్టాల్సి వస్తుందని తెలిపారు. అదేవిధంగా నాయుడుపేట గ్రామంలో ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అలాగే రుణమాఫీని స్వాగతిస్తూ ఆరెంపుల గ్రామంలో బండి జగదీష్ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులుపాల్గొన్నారు.

# తెలంగాణలో గ్రూప్-2,గ్రూప్-3 పోస్టులు పెంచాలి

**గ్రూప్ 1 మెయిన్స్ కు 1:100 మందికి అవకాశం కల్పించాలి**

**– జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి**

**– బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – రాష్ట్రంలో గ్రూప్-2 పోస్టులు, గ్రూప్-3 పోస్టులు పెంచాలని, గ్రూప్-1 మెయిన్స్ కు 1:100 నిష్పత్తి ప్రకారం అభ్యర్థులను ఎంపిక చేయాలని,డిసెంబర్ లో గ్రూప్స్ పరీక్షలు నిర్వహించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన అసెంబ్లీ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గ్రూప్-2, 3 పోస్టులు పెంచుతామని,జీవో 46 భాదితులకు న్యాయం చేస్తామని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు.అదేవిధంగా అక్టోబరు లో రానున్న మెయిన్స్ పరీక్షకు ఒక పోస్ట్ కు వంద మంది ప్రిలిమ్స్ పాసైన అభ్యర్థులకు 1:100 అవకాశమివ్వాలని,గత రెండు ప్రిలిమ్స్ పరీక్షల్లో క్వాలిపై అయిన మెరిట్ అభ్యర్థులు అవి రెండూ రద్దు కావడంతో ఆందోళనకరమైన వాతావరణంలో ఉన్నారని, 2021 తర్వాత 13 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత గ్రూప్-1 ఉద్యోగాలు వచ్చే అవకాశం వచ్చిందని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 1:100 సమర్థించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కాబట్టి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు. టెట్ స్కోర్లను నార్మలైజ్ చేశాకే డిఎస్సీ నిర్వహించాలని, ఏఈఈల నియామకం జరిపించాలని, గురుకుల బ్యాక్ లాగ్‌పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఇప్పటికే ఎంపికైన 140 మంది పోలీసు అభ్యర్థులను శిక్షణకు పంపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వినయ్, సోను, నన్ను, సమీర్, మురళి, పాల్గొన్నారు.

# యల్లంకి అనసూర్యమ్మ చిత్రపటానికి ౧ నివాళులర్పించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**–తల్లిదండ్రుల జ్ఞాపకార్థం శీతల శవపేటిక అందజేసిన కుమారుడు పుల్లయ్య**





జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)– జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యల్లంకి పుల్లయ్య మాతృమూర్తి శతాధిక వృద్ధురాలు యల్లంకి అనసూర్యమ్మ ఇటీవల మరణించారు.అనసూర్యమ్మ దశ దిన కార్యక్రమం ఆదివారం కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ దశదిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. యల్లంకి పుల్లయ్య తల్లిదండ్రులు యల్లంకి నరసయ్య, అనసూర్యమ్మ జ్ఞాపకార్థం గ్రామపంచాయతీ కార్యాలయానికి శీతల శవపేటికను అందజేశారు.ఈ కార్యక్రమంలొ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకట్ రెడ్డి,యల్లంకి పుల్లయ్య కుమారుడు యల్లంకి నరేష్ కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీకేజ్‌కి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి

**– జ్యూడిషియల్ విచారణ జరిపించి దోషులను శిక్షించాలి.**

**– ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బరిగెల, జిల్లా ఉపాధ్యక్షుడు ఖయ్యూం.**




కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కార్మిక ప్రాంతం రామవరం పట్టణంలోని సిపిఐ విఎంఏ పట్టణ కమిటీ సమావేశంలో నీట్ పరీక్షను తక్షణమే రద్దు చేయాలని, నీట్ పేపర్ లీకేజీ ఘటనపై జ్యూడీషియల్ విచారణ జరపాలని భద్రాద్రి కొత్తగూడెం ఏఐవైఎఫ్ (అఖిల భారత యువజన సమాఖ్య) జిల్లా సహాయ కార్యదర్శి బరిగెల భూపేష్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే ఖయ్యూం ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 5వ తేదీన దేశవ్యాప్తంగా జరిగిన నీట్ పరీక్షను దాదాపు 24 లక్షల మంది విద్యార్థులు రాశారని, జూన్ 4న విడుదలైన నీట్ ఫలితాలలో ఎన్నడూ లేని విధంగా 67 మందికి 720/720 మార్కులు వచ్చాయని, టాప్ స్కోర్ వచ్చిన 67 మందిలో 6గురు హర్యానా లోని ఒకే పరీక్ష కేంద్రంలో పరీక్ష రాయడంతో పలు అనుమానాలు తలెత్తాయని అన్నారు. నీట్ పరీక్ష కు ఒక రోజు ముందే మే 4న పక్కా ప్లాన్ ప్రకారం పేపర్ లీక్ చేయడం, ఇందుకోసం బీహార్ కు చెందిన ముఠా 35 మంది విద్యార్థుల నుండి రూ. 30 లక్షల చొప్పున భారీ మొత్తంలో డబ్బు వసూలు చేసినట్లు తేలిందన అన్ని విధాలుగా విచారణ చేయాలని వాళ్ళు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు ఎస్.కె రసూల్ పాషా, మజ్జిగ రణధీర్, వెంకట్, శ్రీనివాస్, నరేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సమస్యలపై విద్యుత్ ప్రజావాణి

**– టిజిఎన్‌పిడిసిఎల్ టిజిఎన్‌పిడిసిఎల్ ఆపరేషన్ సర్కిల్ ఎస్ఈ భీకంసింగ్**

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – టిజిఎన్‌పిడిసిఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టరు, కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం విద్యుత్ సమస్యలపై "విద్యుత్ ప్రజావాణి" కార్యక్రమం నిర్వహించనున్నట్లు టిజిఎన్‌పిడిసిఎల్ టిజిఎన్‌పిడిసిఎల్ ఆపరేషన్ సర్కిల్ ఎస్ఈ భీకంసింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమం మండల పరిధిలో సెక్షన్ (ఏఈ) కార్యాలయంలో, ఇ.ఆర్.ఓ. పరిధిలో ఇ.ఆర్.ఓ.కార్యాలయంలో, సబ్-డివిజన్ పరిధిలో సబ్-డివిజన్ (ఎడిఈ) కార్యాలయంలో, డివిజన్ పరిధిలో డివిజన్(డిఈ) కార్యాలయంలో ఉదయం 10:00 నుండి 01:00 వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లా పరిధిలో సర్కిల్ (ఎస్ఈ) సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయంలో మధ్యాహ్నం 03:00 నుండి 05:00 వరకు నిర్వహించనున్నారని, ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు వినియోగించుకొని, విద్యుత్‌కు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే ఈ "విద్యుత్ ప్రజావాణి" కార్యక్రమంలో నివేదించుకొని, మీ విద్యుత్ సమస్యల పై సత్వర పరిష్కారాన్ని పొందాలని కోరారు.

# మా బొగ్గు మాకేనని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించాలి



**– రౌండ్ టెబుల్ సమావేశంలో తాండ్ర వెంకటేష్**

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – మా బొగ్గు మాకేనని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించే వరకు రా కదలి రా మరోసారి తెలంగాణ హక్కుల కోసం తరలి రావాలని తాండ్ర వెంకటేష్ పిలుపునిచ్చారు. ఆదివారం కొత్తగూడెం హెడ్ ఆఫీస్ దగ్గర ఎస్సీ ఎస్టీ ఆఫీసులో రౌండ్ టేబుల్ సమావేశం లో తాండ్ర వెంకటేష్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం రాకముందే 110 సంవత్సరాల చరిత్ర కలిగినదన్నారు. ఆనాటి నిజాం గవర్నమెంట్ స్వయం ప్రతిపత్తి కలిగిన సింగరేణి సంస్థ ద్వారా భూగర్భం నుండి బొగ్గును వెలికితీయడానికి భూగర్భ గని లోపలికి వెళితే తల్లి గర్భంలోకి వెళ్లినట్టే మనిషి ప్రాణాలతో తిరిగి వస్తాడు రాడ అనే దుర్భరమైన పరిస్థితులలో తెలంగాణ ప్రజలు ప్రాణాలకు తెగించి భూగర్భ గనులోకిదిగి రాకాసి బొగ్గును బయటికి తీసి ప్రపంచానికి వెలుగులు పంచిన చీకటి సూర్యులు అని కీర్తించబడ్డ వేలాదిమంది సింగరేణి కార్మికుల ప్రాణ త్యాగాలతో శ్రమతో నిర్మితమైందని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ అలా ఏర్పడ్డ సింగరేణి ని కాదని ఇక్కడ బొగ్గు బావులను ప్రైవేట్ సంస్థలకు వ్యక్తులకు ఇవ్వాలని ప్రయత్నం చేయడం నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల హక్కులను హరించడమే అవుతుందని ఆరోపించారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణ పోరాట యోధులు వీరమాతలు వీర వనితలు తెలంగాణ సద్భాండవర్గాలు మా బొగ్గు మాకేనని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించే వరకు రా కదలి రా మరోసారి తెలంగాణ హక్కుల కోసం అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక ప్రజా కుల మహిళ ఉపాధ్యాయ విద్యార్థి వ్యాపార సంస్థల సంఘాలు మేధావులందరితో భవిష్యత్తు ఐక్య కార్యాచరణ చేపట్టాలన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాండురంగ చారి, మల్లెల రామనాథం, మోరే భాస్కర్, కురుమేల్ల శంకర్, బొంకూర్ పరమేష్, పుష్పలత, రాజుగౌడ్, మోహన్, రామాచారి, పుష్ప రాజ్, మహేష్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

**– వృద్దులు, దివ్యాంగులకు పోషక ఆహర భోజన పొట్లాల పంపిణి**



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్0 –ారతీయ జన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి కార్యక్రమాన్ని బిజెపి ఆధ్వర్యంలో 28వ వార్డులోని రామటాకీస్ ఏరియాలో 168 పోలింగ్ బూత్‌న ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సేవా హి సంఘటన ద్వారా వృద్ధులకు, దివ్యాంగులకు ఉచిత పోషక ఆహార భోజన పొట్లాలు అందచేశారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గుమలాపురం సత్యనారాయణ పాల్గొని వారి జీవిత విశేషా అంశములను వివరించారు. ఈ కార్యక్రమంలో వి.రామారావు, చిన్ని రాములు, ప్రశాంతి, జి.నిరంజన్, కరుణ, తదితరులు పాల్గొన్నారు.

సూర్య

సోమవారం 24 జూన్ 2024

# కార్మిక చట్టాలను రద్దు చేస్తున్న పాలకులపై కార్మికులు పోరాడాలి

## -సివై పుల్లయ్య పిలుపు

**వైరా.సూర్యమేజర్ న్యూస్:ు**

ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను పాలకులు పెట్టుబడి దారి వర్గాల ఒ త్తిడిలకు తలొగ్గి, రద్దు చేయడానికి పన్నుతున్న పట్లకు వ్యతిరేకంగా కార్మిక వర్గం సంఘటితంగా పోరాడాలని హక్కుల నిలబెట్టుకోవాలని సిపి ఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు సి వై పుల్లయ్య పిలుపునిచ్చారు. ఆదివారం వైరాలోలో అమరుడు వి కిరణ్ నగర్( విక్రమ్ భవన్ )లో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు ) వైరా ఏరియా ఐదవ మహాసభ ఏరియా నాయకులు ఎలదండి బాబు అధ్యక్షతన జరిగింది. హాజరైన కార్మిక ప్రతినిధులు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించినారు. ఈ సందర్భంగా సి వై పుల్లయ్య మాట్లాడుతూ సంఘటిత అసంఘటిత కార్మిక వర్గాన్ని పెట్టుబడి దారి వర్గాలకు, పరిశ్రమల యాజమాన్యాలకు కట్టు బానిసలుగా మార్చటానికి, పోరాటాలు చేయకుండా నిరోధించడానికి పాలకులుకుట్రలు పన్ని కార్మిక చట్టాలను రద్దుకు పూను కుంటున్నారని తీవ్రంగా విమర్శించారు. కార్మికులకు ఎలాంటి చట్ట బద్ధమైన హక్కులు లేకుండా చేయడం పాలకులు తమ ప్రభు భక్తిని నిరూపించుకుంటున్నారని, యాజమాన్యాల, వ్యాపార వర్గాల దయా దాక్షిణ్యాలపై ఆధారపడే ల విధానాలను రూపొందిస్తున్నారని ఆయన విమర్శించారు. పాలకులు ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహిస్తూ ప్రభుత్వ రంగాన్ని గో రికడుతున్నారని, ప్రభుత్వ రంగాలను బడా పెట్టుబడిదారులకు కట్టబెడుతూ దేశ సంపదను దోచిపెడుతున్నారని, పెట్టుబడిదారుల అభివృద్ధి దేశ అభివృద్ధికి ప్రచారం చేయడం దుర్మార్గమైనదని ఆయన విమర్శించారు. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అన్న కారల్ మార్క్స్ సిద్ధాంతానికి కట్టుబడి కార్మిక వర్గం చైతన్యవంతంగా పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మోడీ అధికారంలో ఉన్నప్పుడు సంవత్సరానికి యువతకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తననీ ప ది సంవత్సరాల కాలంలో మోసం చేశాడని ఇప్పటికైనా యువత మోడీ చేస్తున్న మోసాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. 90 శాతం సంపద పదిమంది వద్ద, పది శాతం సంపద 90 మంది వద్ద ఉన్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ కార్మిక చట్టాలను పూర్తిగా రద్దుచేసి ప్రైవేట్ రంగానికి అధికారాలు ఇచ్చి ప్రభుత్వ ఆస్తులను దోచిపెడతాడని, షేర్ మార్కెట్ కుంభకోణం నీట్ పరీక్ష పేపర్ల కుంభకోణం అవినీతి మంత్రులను ప్రోత్సహించటం నరేంద్ర మోడీ దిన చర్యగా పెట్టుకున్నాడని ఆ విమర్శించారు. వికసిత భారత్,వెలుగుతున్న భారత్,80% రేషన్ బియ్యం తింటున్న ప్రజలను అభివృద్ధి చెందిన వారీగా చెప్పుకోవటం సిగ్గుచేటు అన్నారు. ఐ హెచ్ యు జిల్లా అధ్యక్షులు ఏ వెంకన్న మాట్లాడుతూ కార్మికులకు ప్రభుత్వం నుండి గాని యాజమాన్యాల నుండి గాని ప్రమాదం పొంచి ఉన్నదని, కార్మికుల యొక్క రక్త మాంసాలను కరిగించి ధనరాశులను పోగేసి ఇస్తుంటే కార్మికులను ఏమాత్రం కూడా గౌరవించకుండా దోపిడీ చేయటం పెట్టుబడిదారీ సమాజం యొక్క లక్షణంగా కొనసాగుతుందని విమర్శించారు. కార్మికులు కష్టపడి ఉత్పత్తి తీసి పెట్టుబడుదారుల యొక్క జేబులు నింపుతుంటే కార్మికులను మాత్రం హీనంగా చూడటం దుర్మార్గమైనదని ఆయన విమర్శించారు. కార్మిక వర్గం సంఘటితంగా పోరాటాలు నిర్వహించి హక్కులను సాధించుకోవాలని ఆయన



పిలుపునిచ్చారు. జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల అశోక్ మాట్లాడుతూ చేశారు. మోడీ కెసిఆర్ యువతకు నిరుద్యోగాన్ని బహుమానంగా ఇచ్చినారని విమర్శించారు. ఇంటికో ఉద్యోగం, ఉద్యోగాలజాతర కొనసాగిస్తానని మోసం చేశారని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం చేయాలని అన్ని రకాల ప్రమాదాల నుండి కార్మికులను రక్షించుకొనుటకు కొత్త చట్టాల రూపొందించాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వైరా డివిజన్ కార్యదర్శి కే అర్జున్ రావు, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు డి శ్రీనివాసరావు తదితరులు ప్రసంగించారు. మహాసభ ప్రారంభానికి మహాసభల సూచికంగా ఐఎఫ్ టి యు జెండాను ఎలదండి బాబు ఆవిష్కరించారు. గద్దల సహదేవ వక్త లను వేదిక మీదకి ఆహ్వానించారు. అనంతరం ఐఎఫ్టియు వైరా కమిటీని 17 మందితో ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా బండారు భద్రయ్య, ఉపాధ్య క్షుడిగా రాచబంటి రామారావు, కార్యదర్శిగా ఎలదండి బాబు, సహాయ కార్యదర్శిగా గద్దల సహదేవ కోశాధికారిగా కంచర్ల రాజు మరో 12 మంది సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

# మాదిగల ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేయండి

## -ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు వడ్లమూడి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



వరంగల్ జిల్లా కేంద్రంలో మాదిగల ఆత్మ గౌరవ కవాతు ను మాదిగ జాతి యావత్తు కలిసి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు వడ్లముడి వెంకటేశ్వర్లు మాదిగ పిలుపునిచ్చారు.మండల కేంద్రంలోని సూర్య పత్రిక ప్రతినిధితో వడ్లముడి మాట్లాడుతూ మహా జననేత మాదిగల ముద్దుబిడ్డ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 29 సంవత్సరాలు ఎస్సీల్లో ఉన్న 59 ఉపకులాల ఏబిసిడి వర్గీకరణ కోసం సుదీర్ఘ పోరాటం చేసి గెలుపు సమీపంలో ఉన్నారని అన్నారు.30 వ సంవత్సరంలో అడుగుపెడుతున్న మాదిగల ఆత్మగౌరవ కవాతు ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ప్రతి పల్లె నుండి మాదిగ జాతి యావత్తు వరంగల్ జిల్లా లో జరుగుతున్న మాదిగల ఆత్మగౌరవ కవాతు కు ప్రతి ఒక్కరూ కదిలి రావాలని కోరారు.బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఏబిసిడి ఎస్సీ వర్గీకరణ సాధించడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు.మాదిగల ఆత్మగౌరవ కవాత్తును విజయవంతం చేసేందుకు ప్రతి పల్లె నుండి మాదిగ జాతి యావత్తు కదలి రావాలని పిలుపునిచ్చారు.

# రామచంద్రయ్య మృతికి మంత్రి పొంగులేటి సంతాపం

**ఖమ్మం :- సూర్య (మేజర్ న్యూస్):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలానికి చెందిన పద్మశ్రీ అవార్డ్ గ్రహీత “ సకిని రామచంద్రయ్య” అనారోగ్యంతో వారి స్వగృహంలో ఆదివారం మృతి చెందడం పట్ల తెలంగాణ రెవెన్యూ, గృహ, నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు.

# బి.జే.పి జిల్లా కార్యాలయంలో ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఈరోజు జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ కి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గల్లా మాట్లాడుతూ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదానం కాశ్మీర్లో నేడు 370 ఆర్టికల్ రద్దుచేసి భారత్లో విలీనం చేయడంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన ఫలితమేనని అన్నారు.డాక్టర్ ముఖర్జీ 1901 జులై ఆరవ తారీఖున కలకత్తా నగరంలో జన్మించినారని వారు కలకత్తా హైకోర్టులో న్యాయవాదిగా పనిచేశారని బాల్యంలో ఇంగ్లాండ్ కు వెళ్లి బారిష్టర్ అయ్యారు 33 ఏళ్ల వయసులో కలకత్తా యూనివర్సిటీకి పిన్న వయసులోనే వైస్ ఛాన్స్ లర్ గా 1938 వరకు ఆ పదవిలో కొనసాగారని తెలిపారు. ముఖర్జీ అనేక నిర్మాణాత్మకమైన సంస్కరణలు ఈ దేశానికి అందించారన్నారు. కాంగ్రెస్ పార్టీ నెహ్రూ అధికారంలో ఉన్న సమయంలో ఆయన ప్రతిపక్ష నాయకుడు అయ్యారని ,ప్రగతిశీల సంకీర్ణ మంత్రిత్వ శాఖలో ఆర్థిక మంత్రిగా పనిచేశారని, ఒక సంవత్సరంలోపే రాజీనామా చేసి ,హిందువుల ప్రతినిధిగా ఉద్భవించారని తెలిపారు. 1944లో హిందూ మహాసభలో చేరి దానికి అధ్యక్షుడు అయ్యారని తెలిపారు. పండిట్ నెహ్రూ ఆయన్ను తాత్కాలిక కేంద్ర ప్రభుత్వంలో పరిశ్రమలు సరఫరా మంత్రిగా నియమించారని తెలిపారు. ముఖర్జీ 6 ఏప్రిల్ 19న 1950 న క్యాబినెట్ మంత్రికి రాజీనామా చేశారని ,ఆర్ఎస్ఎస్ అధినేత శ్రీ గోల్వాల్కర్ గురూజీతో ఆనాడు సంప్రదింపులు జరిపి 1951లో శ్రీ ముఖర్జీ భారతీయ జన సంఘ్ ని స్థాపించారని తెలిపారు. అదే నేటి భారతీయ జనతా పార్టీగా రూపొందిందని అన్నారు. తాను కలలుగన్న నవ భారతం లో కాశ్మీర్ ని విలీనం చేయాలని దాని ప్రత్యేక ప్రతిపత్తి 370 ఆర్టికల్ రద్దు చేయాలని ఏక్ దేశ్ మే దో విధాన్ ధో ప్రధాన్ తో నిశాన్ నహి చలేగా నహి చలేగా అని పోరాడి భారీ సత్యాగ్రహాన్ని ప్రారంభించారని, శ్యాంప్రసాద్ ముఖర్జీ 1953లో కాశ్మీర్ సందర్శించడానికి వెళ్లి సరిహద్దు దాటుతుండగా మే నెల 11వ తేదీన అరెస్టు చేయబడ్డారని,అరెస్టు చేయబడి ఆనాడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం కాశ్మీర్ జైల్లో వేస్తే జూన్ 23 1953న అనుమానాస్పద స్థితిలో మరణించడం జరిగిందని,ఆయన బలిదాన ఫలితాలమే నేటి మన ప్రధాని నరేంద్ర మోడీ 370 ఆర్టికల్ రద్దుచేసి కాశ్మీర్లో భారత్ ను విలీనం చేసినటువంటి ఘటన అందరికీ తెలిసిన విషయమే నన్నారు.వారి త్యాగపలతమే జమ్మూ కాశ్మీర్ భారత్లో విలీనం అయిందని తెలిపా.రు ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కనుమర్లపూడి ఉపేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య జిల్లా ఉపాధ్యక్షులు బోయినపల్లి చంద్రశేఖర్, వేల్పుల సుధాకర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, ఓ .బి.సి.మోర్చా జిల్లా అధ్యక్షులు వీరుగౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు దంతు జ్వాలా నరసింహారావు, వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు, మహిళా మోర్చా నాయకురాలు నీలిమ, నాగమణి, ఖమ్మం వన్ టౌన్ అధ్యక్షులు పిల్లలు మరి వెంకట్, ప్రధాన కార్యదర్శి డికొండ శ్యామ్,జిల్లా నాయకులు రేఖా సత్యనారాయణ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, మధు, గజల శ్రీనివాస్, మృత్యుంజయరావు, జంగిల్ రమణ, రేపాకుల సైదులు తదితరులు పాల్గొన్నారు.